


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 207 | బుధవారం 30- జులై 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695



## ఎన్ని అప్పులున్నా..
# సంక్షేమ పథకాల అమలు

●పదేళ్ల పాలన గాలికి వదిలేసిన వారు ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో విమర్శలు ●సీఎం రేవంత్ నాయకత్వంలో సంక్షేమానికి దిశా : గడ్డం ప్రసాద్ కుమార్ ●రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం ప్రారంభం ●ఇందిరమ్మ ఇళ్ల కోసం ఉచిత ఇసుక, లక్ష రూపాయల రుణాలు అందుబాటులోకి ●తాండూర్ నియోజకవర్గ అభివృద్ధికి 370 కోట్ల ప్రణాళిక ●పేదల విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం – ప్రజల కోసం పనిచేస్తున్నాం: కాంగ్రెస్ మంత్రుల ప్రకటన

**న్యూస్ డెస్క్, 29 జూలై (కెరటం న్యూస్):** పదేళ్ల పాలన గాలికి వదిలేసి, ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రేలాపనలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కందనెల్లి సమీపంలో జిపిఆర్ ఫంక్షన్ లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్, పెద్దేముల్, మున్సిపల్ లకు సంబంధించిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉద్యోగులు అర్థం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని భట్టి చెప్పారు. అంతేగానీ ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

రాష్ట్ర ఉద్యోగుల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని సీఎం చెప్పారని గుర్తు చేశారు. దానిని బీఆర్ఎస్, బీజేపీ నేతలు సిలువలు పలువులు చేసి మాట్లాడుతున్నారన్నారు. రూ. ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన గత పాలకులు ఏనాడూ ఉద్యోగులకు మొదటి తారీకున జీతాలు ఇవ్వలేదన్నారు. ఎన్ని అప్పులున్నా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసినట్లే ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాపాడుకుంటామన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీలకు
## మాట్లాడే అర్హతే లేదు
**: జగ్గారెడ్డి**



**న్యూస్ డెస్క్, 29 జూలై (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల విషయంలో బీఆర్ఎస్, బీజేపీలు కలిసి డ్రామాలు చేస్తున్నాయని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. ఈ రెండు పార్టీలకు బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే అర్హతే లేదన్నారు. బీసీ అంశం లేవనెత్తిందే కాంగ్రెస్ పార్టీ అన్న ఆయన కచ్చితంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ఏ పార్టీ అయినా సంక్షేమ పథకాలను స్వాగతించాల్సిందే..



**న్యూస్ డెస్క్, 29 జూలై (కెరటం న్యూస్):** అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఏ పార్టీ అయినా స్వాగతించాల్సిందేనని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. పథకాల విషయంలో విమర్శలు చేసుకుంటూ పోతే అర్హులైన పేద, బడుగు వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆమె వ్యాఖ్యానించారు.

# భారత్ దాడులతోనే
## పాక్ కాళ్ల బేరానికి వచ్చింది
**: ప్రధాని మోదీ**



**న్యూస్ డెస్క్, 29 జూలై (కెరటం న్యూస్):** భారత్ దాడులతో నే పాక్ కాళ్ల బేరానికి వచ్చిందన్నారు ప్రధాని మోదీ. ఏప్రిల్ 22 న పహల్గాం దాడి తర్వాత 22 నిమిషాల్లోనే ప్రతీకారం తీర్చుకున్నామన్నారు ప్రధాని మోదీ. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నిచ్చాం.. ఎక్కడ , ఎలా వ్యవహరించాలో తేల్చుకోవాలని సైన్యానికి చెప్పామన్నారు. భారత్ దెబ్బకు పాక్ ఎయిర్ బేస్ ఇప్పటికీ ICU ఉందనన్నారు ప్రధాని మోదీ. భారత్ తయారు చేసిన డ్రోన్లు, క్షిపణులు పాక్ ను కూల్చాయన్నారు మోదీ. గతంలో దాడులు చేసి ఉగ్రవాదులు ప్రశాంతంగా నిద్రపోయేవారు.. ఇప్పుడు దాడులు చేయాలంటేనే ఉగ్రవాదులకు చెమటలు పడుతున్నాయన్నారు. భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టినప్పుడు ఏ దేశమూ అడ్డు చెప్పలేదు. ఏ దేశాధినేత యుద్ధం ఆపాలని చెప్పలేదు.. దాడులు ఆపాలని పాక్ గగ్గోలు పెట్టింది..

## మోదీ సర్కార్ భద్రతా వైఫల్యమే పహల్గాం ఉగ్రదాడి: ప్రియాంక గాంధీ



**న్యూస్ డెస్క్, 29 జూలై (కెరటం న్యూస్):** పహల్గాం ఉగ్రదాడి పూర్తి మోదీ సర్కార్ భద్రతా వైఫల్యమే అన్నారు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ. పహల్గాం దాడికి బాధ్యత వహించకుండా.. ఆపరేషన్ సింధూర్ క్రెడిట్ తీసుకుంటోందని విమర్శించారు. పాకిస్తాన్ లో కూర్చొని మనదేశంపై దాడి చేస్తే ఐబీ ఏం చేస్తోందని ప్రియాంకగాంధీ ప్రశ్నించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో
# స్థానికులకే టికెట్



**న్యూస్ డెస్క్, 29 జూలై (కెరటం న్యూస్):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఫోకస్ పెంచాయి. త్వరలో రానున్న ఉప ఎన్నికకు అన్ని పార్టీలు సిద్ధం అయ్యాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో స్థానికులకే టికెట్ ఇవ్వనున్నట్లు ఖరాకండిగా చెప్పారు. బయట నుంచి వచ్చిన వారికి టికెట్ఇవ్వమని తేల్చి చెప్పారు. అందరి అభిప్రాయాలు తీసుకుని పార్టీ అభ్యర్థిని ప్రకటిస్తుందని అన్నారు.కాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతితో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయింది. అయితే తమ స్థానాన్ని తామే దక్కించుకోవాలని బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తోంది. మాగంటి గోపినాథ్ భార్యకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి.. మరోసారి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని పింక్ పార్టీ అధిష్టానం ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# బీజేపీ నా ఇల్లు...
## వేరే పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదు



●తప్పులు జరుగుతున్నాయి.. బీజేపీలో తన రాజీనామా ఆమోదం వెనుక వాళ్ల కుట్రలు జరిగాయి ●పార్టీ ఆహ్వానిస్తే తిరిగి బీజేపీలో చేరతా
●హైకమాండ్‌కు అన్నీ వివరించాకే తిరిగి పార్టీలో చేరుతాను ● హిందుత్వం నా అజెండా
– గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

## కుర్చీ కాపాడుకునేందుకు
## సీఎం రేవంత్ కష్టపడుతున్నారు!



**న్యూస్ డెస్క్, 29 జూలై (కెరటం న్యూస్):** ఖమ్మం, నల్గొండ జిల్లా నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పని చేయనివ్వటం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. సీఎం రేవంత్ కుర్చీ కాపాడుకోవాడం కోసమే తన సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందని, అందువల్లే మీనాక్షి నటరాజన్ పాదయాత్ర కూడా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. యూరియా విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి రామచంద్ర రావు సవాల్ విసిరారు. ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు సేకరిద్దాం అని, తనది తప్పైతే రాజీనామా చేస్తానంటూ సవాల్ చేశారు. యూరియా సరఫరా విషయంలో ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు తీసుకోవచ్చని, అందులో తాము చెప్పేది అబద్ధమైతే తాను రాజీనామాకు సిద్ధమని.. మరి తుమ్మల రాజీనామా చేస్తాడో చూడాలని రామచంద్ర రావు అన్నారు.

## డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ కలెక్టర్లుగా పదోన్నతులు

●హర్షం వ్యక్తం చేసిన రెవెన్యూ జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి
●రెవెన్యూ మంత్రిని కలిసిన రెవెన్యూ సంఘాల నేతలు



## బీసీ బిల్లు సాధన కోసం
# 72 గంటల దీక్ష చేస్తా

●అనుమతి లేకపోతే ఎక్కడ కూర్చున్నా దీక్ష చేస్తా ●బీసీ బిల్లు పెండింగ్‌పై కోర్టుకెళ్లకుండా ఎందుకు మౌనంగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం? ● బీసీ సీఎం, బీసీ పీఎం అని చెప్పే బీజేపీ బీసీల విషయంలో శూన్యం ●అఖిలపక్షం ఢిల్లీకి రావాలి – బీసీ రిజర్వేషన్లపై కవిత డిమాండ్



**న్యూస్ డెస్క్, 29 జూలై (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆగస్టు 4,5,6 తేదీల్లో తాను 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయబోతున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ప్రభుత్వ అనుమతి కోరి దీక్షకు దిగుతానని ఒక వేళ అనుమతి ఇవ్వకుంటే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను 72 గంటలు దీక్ష చేస్తే నాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ మభ్యపెడుతోంది
**: మాజీ మంత్రి తలసాని**



**న్యూస్ డెస్క్, 29 జూలై (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రజలను కాంగ్రెస్ మభ్య పెడుతోందని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

# సాబీర్ పాషాను ఘనంగా సత్కరించి అభినందించిన ఆచార్య డాక్టర్ మద్దెల బృందం

**కొత్తగూడెం, 29 జూలై (కెరటం న్యూస్):** పురిటి నొప్పులతోనే పోరాటాలను, ఉగ్గుపాలతోనే ఉద్యమాలను, తప్పటడుగులతోనే త్యాగాలను, ఆస్వాదించి అవపోసనం పట్టి, వాటన్నిటినీ మేలవించి విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు పార్టీలో నాయకుడిగా ఎదిగిన సాబీర్ పాషా , ఇంతింతై ,వటుదింతై అన్నట్లుగా పీడిత తాడిత ప్రజల ,కార్మిక కర్షకుల, బడుగు బలహీన వర్గాల సమస్యలను భుజాన వేసుకొని అలుపెరుగని కార్మికుడిగా, సుఖమెరుగని శ్రామికుడిగా, 24 గంటల సర్వీస్ చేస్తూ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి అన్ని విషయాలలో కుడి భుజంగా వ్యవహరిస్తూ అటు రాష్ట్ర పార్టీ సెక్రటరీగా ఇటు ఎమ్మెల్యేగా రెండు బరువైన పాత్రల బరువును తన భుజస్కందాల మీద వేసుకొని ఎమ్మెల్యే అలసటను తగ్గిస్తూ అన్ని వర్గాల ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ ఎన్నికలలో అద్భుతమైన విజయ వ్యూహకర్తగా తనకు తానే సాటి అనిపించుకుంటూ ఇటీవల సిపిఐ పార్టీ ఎన్నికలలో మూడవసారి ఏకగ్రీవంగా జిల్లా సెక్రటరీగా ఎన్నికై హ్యాట్రిక్ వీరుడిగా విజయ పతాకం ఎగరవేసినందుకు, భవిష్యత్తులో కమ్యూనిస్టు యోధుడిగా ఇంకా ఉన్నత స్థానాలు అధిరోహించాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కవి సినీ గీత రచయిత గాయకులు సమాజ సేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో, ఇటీవల మూడోసారి హ్యాట్రిక్ వీరుడుగా జిల్లా సెక్రటరీగా ఎన్నికైన, అభిమాన పాత్రుడు ఎస్ కే సాబీర్ పాషాకి పూల దండలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. సన్మానం అంటే అభిమానమని, అభిమానాన్ని ఎప్పుడూ కూడా తృణీకరించవద్దని, సాబీర్ పాషా భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఎస్కే సాబీర్ పాషా స్పందిస్తూ.. అన్ని రంగాలలో ఆరితేరిన మహా వ్యక్తి, ఆచార్య



డాక్టర్ మద్దెల శివకుమార్ అన్న తనకు గత 40 సంవత్సరాలుగా అత్యంత సన్నిహితుడని, వారి అభిమానం ఈ సన్మానం తన గురుతర బాధ్యతను ఇంకా పెంచిందని తప్పని సరిగా వారి ఆకాంక్ష మేరకు అన్ని వర్గాల ప్రజలకు సేవలందిస్తూ భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనలో ముందుకు నడుస్తామని కృతజ్ఞతలు తెలుపుతూ, హర్షద్వానాల మధ్య ప్రకటించారు. ఈ ఆత్మీయ సత్కార అభినందన కార్యక్రమంలో ఎస్ కే సాబీర్ పాషా, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతో పాటు అపరబాలు అల్లి శంకర్, ఆదివాసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసం రామకృష్ణ, భారతరత్న అంబెద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పరి నవతన్, ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు దుంపల సుధాకర్ , అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మద్దెల ఆదర్శ్ డేవిడ్, చింటూ ఎఫ్రాయిమ్, సుమన్, కేదాసి కిరణ్, పాల్ సుహాస్ , జాన్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టాలు లేని పంట ఆయిల్ పామ్



**వైరా, 29 జూలై (కెరటం న్యూస్):** అన్ని విధాలుగా ఆయిల్ పామ్ సాగు లాభదాయకమని వైరా డివిజన్ ఉద్యాన అధికారి ఆకుల వేణు తెలిపారు. కొనిజెర్ల మండలంలోని రాజ్యాతండ గ్రామము లోనీ "ఆయిల్ పామ్ సాగుపై అవగాహన" కార్యక్రమంలో తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరం ల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని, కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని, చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని,మార్కెటింగ్ సౌకర్యం ఉన్నపంట అని తెలిపారు. ప్రభుత్వం 200 రూపాయల విలువ గల మొక్కని రాయితీ మీద 20 రూపాయల కి ఇవ్వడం తో పాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున ఇస్తుంది. ఆయిల్ పామ్ పంటకు ఎస్సీ, ఎస్టీ లకు 100 శాతం, బీసీ లకు మరియు చిన్న సన్న కారు రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ మురళి, ఆది విశ్వవర్ధన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కాషాయం జోష్..! రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం

**● వంద కార్లతో భారీ కాన్వాయ్ ● కూసుమంచి శివాలయంలో పూజలు ● ఖమ్మం వీధుల్లో బైక్ ర్యాలీ సందడి ● అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ● మేధావులతో సమకాలీన అంశాలపై చర్చ ● భారీగా తరలివచ్చిన కార్యకర్తల కదలిక ● పార్టీ కార్యాలయ ప్రారంభంతో కొత్త శకం**

**ఖమ్మం బ్యూరో, 29 జూలై (కెరటం న్యూస్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ పునాది మరింత బలపడేలా ఈ పర్యటన సాగింది. సంప్రదాయ పూజలతో ప్రారంభమై, మేధో మంతనంతో ముగిసిన ఈ పర్యటనలో పార్టీ భావితరాల కార్యకలాపాలకు దిశానిర్దేశం లభించింది. నాయకునిగూడెం వద్దే వందలాది కార్యకర్తలు కార్లపై చేరుకుని భారీ కాన్వాయ్ ద్వారా స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, ఇతర నేతలు రాష్ట్ర అధ్యక్షునికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. రామచంద్రరావు మొదట కూసుమంచిలోని శివాలయాన్ని దర్శించి గణపతి పూజలతో పర్యటనకు శుభారంభం చేశారు. స్థానికులు సాంప్రదాయబద్ధంగా పూలతో స్వాగతం పలికారు. అనంతరం ఖమ్మం నగరంలో వేలాది మంది కార్యకర్తల బైక్ ర్యాలీతో దత్త తిరిగారు. వైరా రోడ్డు మీదుగా జడ్పీ సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అక్కడ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించారు. ఇది సమాజంలో న్యాయం, సమానత్వం పట్ల పార్టీ కట్టుబాటును చూపించింది. ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా నేతల కాన్వాయ్ సప్తపది ఫంక్షన్ హాల్‌కి చేరగా, అక్కడ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలకు





ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ. .. బీజేపీ మాత్రమే ప్రజల పక్షాన నిలబడి వ్యవస్థను మారుస్తుంది. ఖమ్మంలో పార్టీ బలపడటం నా ప్రధాన లక్ష్యం," అని చెప్పారు. పలు నియోజకవర్గాల నుంచి వచ్చిన నాయకులు తమ ప్రాంతీయ సమస్యలు వివరించి, పార్టీ బలోపేతానికి సూచనలు చేశారు. మేధో మంతనంలో మౌలిక అవసరాలపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఈ అనంతరం ఖమ్మం బైపాస్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కొత్త బీజేపీ జిల్లా కార్యాలయాన్ని రామచంద్రరావు ప్రారంభించారు. ఈ కార్యాలయం పార్టీ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారనుంది. ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు. తర్వాత సూర్యతేజ ఫంక్షన్ హాల్‌లో మేధావులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా పరిస్థితులు, సామాజిక సమస్యలు, రాజకీయ వ్యూహాలు వంటి అంశాలపై వారి అభిప్రాయాలను విన్నారు. ఖమ్మం పర్యటన ముగిసిన అనంతరం రామచంద్రరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బయలుదేరారు. ఈ పర్యటన బీజేపీకి స్థానికంగా మళ్లీ ఉత్సాహం నింపింది. పూజలతో ప్రారంభమై, బహిరంగ కార్యక్రమాలు, మేధోచర్చలతో ముగిసిన ఈ పర్యటన కార్యకర్తల్లో నూతన ధైర్యాన్ని కలిగించింది.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సింగరేణి సిఎండిని ఆదర్శంగా తీసుకోవాలి

## లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్



**కొత్తగూడెం, 29 జూలై (కెరటం న్యూస్):** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలో మొక్కలు నాటి పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ.. పరిశ్రమకంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాలో అంతే స్థాయిలో కాలుష్యం తిరుగుతుండడం , వాహన కాలుష్యం వల్ల పర్యావరణానికి ఏ విధంగా హాని జరుగుతుందో ప్రతి ఒక్కరు అనుభవిస్తున్నారని కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని రానున్న తరాలకి మనం ఇచ్చే గొప్ప బహుమానం అదేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ సింగరేణి లైజన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, పర్యావరణ ప్రేమికులు మొక్కల రాజశేఖర్, గ్రామస్తులు యోగా గురువులు పిచ్చయ్య, జగన్మోహన్ బండారి, నరేష్, రిషి, బీసీ సంఘం నాయకులు సీతారాం తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో అమరుల సంస్మరణ సభ



**ఖమ్మం టౌన్, 29 జూలై (కెరటం న్యూస్):** ఖమ్మం పట్టణంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం(మార్క్సిస్టు- లెనినిస్టు) పార్టీ ఆధ్వర్యంలో భారత విప్లవ పంథా నిర్మాతలు అమరులు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి మరియు శిష్టా విజయ్ శర్మ గారల"సంస్మరణ సభ"ను పార్టీ నాయకులు కామ్రేడ్ కె.ఎర్రబాబు గారి అధ్యక్షతన జరిగింది. ఈ "సంస్మరణ సభ"కు ముఖ్యఅతిథిగా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ డాక్టర్ జతిన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ దేవులపల్లి వెంకటేశ్వరరావు బండమీది చందుపట్ల గ్రామంలో జన్మించి విద్యార్థి దశనుండే అభ్యుదయభావాలు ఆకట్టి కమ్యూనిస్టు పార్టీ ఆకర్షితులై సభ్యత్వం తీసుకున్నారు. బెనారస్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివి వందేమాతరం ఉద్యమంలో పాల్గొని విప్లవానికి నాంది పలికి,నాటి తెలంగాణ భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు, దేశముఖ్ గుండాల వెట్టి చాకిరి గురవుతున్న సామాన్య ప్రజలను సంఘటిత పరచి "తెలంగాణ ప్రజల సాయుధ పోరాటం"స్వయంగా నిర్వహించి పది లక్షల ఎకరాల భూములను పంచుకొని, మూడువేల గ్రామాలలో ఎర్రజెండాను ఎగురవేశారు.ఈనాడు భారతదేశంలో ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని, భూస్వామ్య విధానం రద్దు దున్నేవానికి భూమి.. సాధించడం కోసం వ్యవసాయక విప్లవం ద్వారానే ఉద్యమాలు ముందుకు కొనసాగుతాయని అని భారత విప్లవోద్యమ నిర్మాతలు కామ్రేడ్స్ డి.వి,టి.ఎన్ లు చూపిన జనతా ప్రజాతంత్ర విప్లవ బాటలో విప్లవోద్యమాన్ని నిర్మిస్తున్నాము.ఈ ప్రజా యుద్ధ పంథాలో ప్రజలందరూ పాల్గొని భారత విప్లవం కోసం కృషి చేయాలి అని అన్నారు.ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపిడిఆర్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.విజయేందరావు గారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని బారత పాలకవర్గాలు 78 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచ్చి పూర్తికావస్తున్న భూమి సమస్యలపై పోరాడుతున్న ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఏజెన్సీ ప్రాంతంలోనీ గిరిజనులపై నిర్బంధం కొనసాగిస్తుంది.అయిన తాము పోడుకొట్టిన భూములను సైతం సాధించే వరకు మా పోరాట%శీ% ఆగదు అని పోడు భూములపై గిరిజన, గిరిజనేతర పేదలు అందరిని ఐక్యతతో విప్లవోద్యమంగా ప్రజలను ముందుకు కదిలిస్తూ పోరాటాలు త్యాగ ఫలితమే భారత విప్లవ రథసారదులు కామ్రేడ్ డి వి,టి.యన్ లకు అందించే అసలైన నివాళి. కామ్రేడ్ విజయ్ శర్మ డి వి,టి యన్ రూపొందించిన లైన్ ను ఏకీభవించి పార్టీలోకి వచ్చి50 సంవత్సరాలు అయి 40 సంవత్సరాలు అజ్ఞాతంలో ఉండి,10 సంవత్సరాలు ప్రజల మధ్య జీవనం సాగించిన గొప్ప విప్లవ త్యాగమూర్తి కామ్రేడ్ విజయ్ గారికీ మనమ%శీ%దిస్తున్న అసలైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పడిగ ఎర్రయ్య,గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గన్నెబోయిన వెంకటాద్రి,ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దండా లింగయ్య, భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్ట్ లెనినిస్టు)రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పోలెబోయిన ముత్తయ్య, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాణాల లక్ష్మణా చారి, గ్రామీణ పేదల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కల్తి రామచంద్రయ్య మరియు నవోదయ కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. ఈ"సంస్మరణ సభ"లో కార్యకర్తలు,ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు



# సర్వజ్ఞలో దంత వైద్య శిబిరం సక్సెస్



**ఖమ్మం ఎడ్యుకేషన్, 29 జూలై (కెరటం న్యూస్):** ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ ప్రాంగణంలో మంగళవారం ఉచిత దంత సంరక్షణ శిబిరం ఘనంగా నిర్వహించబడింది. దంత వైద్య నిపుణులు ఈ శిబిరంలో విద్యార్థులు మరియు సిబ్బందికి ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం మమత దంత వైద్యశాల నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ బి.వెంగళరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రతియొక్కరు వారి దంతాల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, నోటి పరిశుభ్రత ప్రాముఖ్యత, మరియు సాధారణంగా ఎదురయ్యే దంత సమస్యలపై విలువైన సూచనలు, సలహాలు అందించారు. ప్రతి ఒక్కరూ దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం ద్వారా మొత్తం శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్ర కుమార్ గారు మరియు నీలిమ గారు ప్రసంగిస్తూ దంత సంరక్షణ ఆవశ్యకతను నొక్కి చెప్పారు. దంత ఆరోగ్యం యొక్క ప్రాధాన్యతను విశదపరిచారు. దంతాలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడం ద్వారా సంపూర్ణ శారీరక శ్రేయస్సును ఎలా పెంపొందించుకోవచ్చో వారు తెలియజేశారు. ఈ సందర్భంగా దంతాలను జాగ్రత్తగా చూసుకోవడానికి పాటించాల్సిన పద్ధతులు, నోటి శుభ్రత యొక్క ఆవశ్యకత, మరియు సాధారణంగా ఎదురయ్యే నోటి సమస్యల నివారణకు సంబంధించిన ముఖ్యమైన మార్గదర్శకాలను అందించి, అందరిలో స్పృహను కలిగించారు. ఈ ఉచిత దంత సంరక్షణ శిబిరం ద్వారా విద్యార్థులు, సిబ్బంది తమ దంత సమస్యలపై అవగాహన పెంచుకోవడంతో పాటు, సకాలంలో పరీక్షలు చేయించుకునే అవకాశం లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి సర్వజ్ఞ యాజమాన్యం పూర్తి సహకారం అందించింది



# డీడీ కస్తాల ఎస్సీ (బి) హాస్టల్లో రాత్రి బస



**ఖమ్మం టౌన్, 29 జూలై (కెరటం న్యూస్):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, ఈరోజు ఖమ్మం నగరంలోని ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని చెప్పారు. ప్రతిరోజు అందిస్తున్న మెను వివరాలు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి మరియు విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు, టి.స్టాలిన్ నాలుగో తరగతి సిబ్బంది విజయ్ కుమార్, తిరుపతిరావు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.